
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(1), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

# జూకంటి జగన్నాథం కథలు - కుటుంబ స్థితిగతులు

**శివమ్మ బాపన,**

**తెలుగు అధ్యాపకురాలు,**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల,**

**రాయచోటి,**

**అన్నమయ్య జిల్లా.**

**ఫోన్ నెంబర్ - 9581471476**

**mail id - mshtelugu@gmail.com**

**పరిచయం** :- జూకంటి జగన్నాథం గారు తెలంగాణ రాష్ట్రానికి చెందిన కవి, కథకులు. 16 కవితా సంకలనాలు, రెండు కథల పుస్తకాలు వెలువరించారు. ఈయన 1955 జూన్ 20న దుర్గయ్య, సుశీల దంపతులకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగళ్ళపల్లి గ్రామంలో జన్మించారు. 1993లో ప్రారంభమైన ఈయన సాహిత్య ప్రస్థానం నేటికీ కొనసాగుతూనే ఉంది. ఈయన ప్రధానంగా వచన కవిత్వం రాశారు. స్థానిక మండలికంలో సాగే ఈయన రచనలు కన్నడ, తమిళ, హిందీ,ఆంగ్లభాషలోకి అనువాదమయ్యాయి అంటే ఎంత గొప్ప రచనలో అర్థం చేసుకోవచ్చు. వీరి ప్రతిభకు గుర్తింపుగా ఎన్నో పురస్కారాలు అందుకున్నారు. వస్తు పరంగా మంచి కవిగా, శిల్పం దృష్ట్యా మంచి కథకుడిగా, వాస్తవిక దృక్పథం కలిగిన రచయితగా ప్రసిద్ధి చెందారు. ప్రధానంగా ప్రపంచీకరణపై మొదట్లోనే నిరసనగళం విప్పిన కవిగానే కాకుండా ప్రపంచీకరణ పరిణామాలను మొదటగా తెలుగు సాహిత్యంలో రాసిన కవిగా గుర్తింపు పొందారు.

**నేపథ్యం** :- ప్రపంచీకరణ ప్రభావం వల్ల నగరీకరణ అభివృద్ధి చెందింది. కులవృత్తులు నిరాదరణకు గురి అయ్యాయి. కరువులు సంభవించడం వలన వలసలు పెరిగాయి. కాలంతో పాటు అన్ని మారుతున్నాయి. అంటరానితనం వల్ల చిన్న చూపు చూడబడ్డ వాళ్లు తమకు నచ్చిన వృత్తిని ఎంచుకొని నచ్చిన విధంగా బతకడానికి ప్రపంచీకరణ కారణమైనప్పటికీ కొందరు మనుషుల జీవితాలలో అభివృద్ధి లేకపోగా జీవన స్థాయి దిగజారిపోతూ వచ్చింది.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(1), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

Cover Page

శ్రమదోపిడి, రాచరిక వ్యవస్థ, ప్రభుత్వ వైఫల్యాలను, అభివృద్ధి పేరుతో జరిగే అరాచకాలను, దళారుల వల్ల జరిగే అన్యాయాలను, సమకాలీన సమస్యల పట్ల స్పందిస్తూ ఈ కథలను రాశారు. పొలాన్ని బలంగా భావించే రైతన్నల దుస్థితిని చూసి చలించిపోయారు. వలస లంటూ తల్లి కొంగు నీడ నుంచి తరలిపోతున్న కొడుకులను చూసి తల్లడిల్లిపోయారు. ఊళ్లను ఖాళీ చేయించి ప్రాజెక్టుల పేరుతో జనాలను నిర్వాసితులను చేస్తున్న ప్రభుత్వ విధానాలకు విలవిలలాడిపోయారు. ఏదైనా కూల్చడం సులభమే కానీ నిర్మించడం చాలా కష్టం అనే బాధను అక్షర రూపంలో మన కళ్ళ ముందుకు తీసుకువచ్చారు. వ్యవస్థలో జరుగుతున్న మార్పులకు రాజకీయం ఒక కారణమైతే, అధికారాన్ని సొంతం చేసుకుని చేస్తున్న పనుల వెనుక స్వార్థం మరొక కారణమని భావించారు. కవిత్వంలో ఇమడని విషయాలను కథల రూపంలో మన కళ్ళ ముందుకు తెచ్చారు.

**వలస** :- చతుష్షష్ఠి కళల్లో చేనేత ఒకటి. చేనేత రంగానికి నేత పనివారికి భారతదేశ చరిత్రలో గొప్ప స్థానం ఉంది. వస్త్రాలను నేయడంలో వారి ప్రతిభ అంతర్జాతీయ కీర్తిని గడించింది. అగ్గి పెట్టెలో పట్టే చీరలను నేసిన ఘనచరిత నేతన్నలది. ఇంత గొప్ప చరిత్ర కలిగిన నేత పని వారి పరిస్థితి మిల్లు వస్త్రాల రాకతో రోజురోజుకీ ఎలా దిగజారిపోయిందో కళ్ళకు కట్టినట్లు చూపిస్తుంది ఈ కథ. మైసయ్య సొంత ఊరు సుంచన కోట. నేతపని ఇతని వృత్తి. రోజు రోజుకి చేనేత వస్త్రాలకు ఆదరణ తగ్గిపోతూ ఉండడంతో పూట గడవక సొంతూరును విడిచి భార్య కొడుకును వెంటబెట్టుకుని ఎన్నో ఊర్లు,తాలూకాలు, జిల్లాలు దాటి సిరిసిల్లకు వచ్చాడు. తన పెళ్లికి 200 అప్పు అయింది. అది తీర్చలేక ఉన్న చిన్న ఇల్లు షావుకారుకి బాకీ కింద రాసి ఇచ్చేశాడు. బ్రతకడం కోసం సిరిసిల్లలో సేటు దగ్గర కూలి పనికి చేరాడు. అయినా ఇల్లు గడవడం కష్టమైంది. కొడుకుని చదువు మాన్పించి తాను పనిచేసే సేటు దగ్గరే నెల జీతానికి కండెల దారాన్ని భీముకు చుట్టే పనిలో చేర్చాడు. అయినా తన కష్టాలు తగ్గలేదు. సాపుడు మగ్గాలు పోయి చక్రం మగ్గాలు వచ్చాయి. చక్రం మగ్గాలు పోయి కరెంటుతో నడిచే "లూం" లు వచ్చాయి. కానీ మైసయ్య బ్రతుకులో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(1), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

మైసయ్య భార్య బీడీలు చుట్టే పనికి కుదిరింది. రాజేశం పవర్లూమ్ నడపడం నేర్చుకుని పని చేస్తున్నాడు. పెళ్లీడు రావడంతో రాజేశం కు మైసయ్య పెళ్లి చేశాడు. 2000 రూపాయలు బాకీ అయింది. ఆ బాకీ ఎలా తీర్చాలో ఎంత ఆలోచించినా సరైన మార్గం కనిపించలేదు. గవర్నమెంట్ ఇచ్చిన స్థలంలో చిన్న ఇల్లు కట్టుకోవాలని ఆశ చావడం లేదు. ఒక స్నేహితుని సలహాతో చివరికి రాజేశం బొంబాయి కి పోవాలనే నిర్ణయానికి వచ్చాడు. డబ్బు సంపాదించి అప్పు తీర్చి, చిన్న ఇల్లు కట్టుకోవాలని ఈ నిర్ణయాన్ని తీసుకున్నాడు. తల్లిదండ్రులని, భార్యను ఒప్పించాడు. పెళ్లయి రెండు నెలలు మాత్రమే అయింది. అయినా తప్పనిసరి పరిస్థితుల్లో ఇలాంటి నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. మైసయ్య కుటుంబ పోషణార్థం పల్లెటూరు నుండి పట్టణానికి వచ్చాడు. కానీ బ్రతుకులో ఎలాంటి మార్పు లేదు. అదేవిధంగా మైసయ్య కొడుకు రాజేశం కూడా. మైసయ్య కనీసం కొడుకు పుట్టే వరకైనా సొంత ఊరిలో నివసించాడు. కానీ కొత్తగా పెళ్లి అయిన రాజేశం ఏ అచ్చట ముచ్చట తీరకముందే రెండు నెలలకే భార్యను వదిలి బొంబాయి వెళుతున్నందుకు అందరూ ఎంతో బాధపడ్డారు. ఏడుస్తూ జాగ్రత్తలు చెప్పారు. రాజేశం కు కూడా ఏడుపు వస్తోంది. తప్పనిసరి పరిస్థితుల్లో " పట్టణం అనే ఇనుప కౌగిలిలో నుంచి నగరం అనే రాక్షసి నోట్లోకి పోతున్నరాజేశం అవ్వా! రాధాబాయిని మంచిగా చూసుకోండ్రి" అని చెప్పి బొంబాయి బస్ ఎక్కి వెళ్ళాడు. కాలంతోపాటు నేత మగ్గాల విషయంలో, వస్త్రాల విషయంలో ఎన్నో మార్పులు సంభవించాయి కానీ, నేతన్నల జీవితాలలో మాత్రం ఎలాంటి మార్పులు రాకపోగా, జీవన విధానం నానాటికి దిగజారి పోతూ ఉందని ఈ కథ తెలియజేస్తుంది.

**స్థన్యం** :- అవసరం మనిషిని ఏ స్థాయికైనా దిగజారుస్తుందని అందరికీ తెలిసిన విషయమే. మానవ జీవితంలో అవసరానికి ఆదుకునే వారు ఉండరు కానీ అవసరాన్ని అడ్డం పెట్టుకుని వాడుకునేవారు చాలా మందే ఉంటారు. బాధలు గొప్పవా బంధాలు గొప్పవా అంటే బంధాల కోసం పడే బాధలే గొప్ప అని నిరూపించిన కథ స్థన్యం. ఈ కథలో భూలక్ష్మి, భూమయ్యలు అన్యోన్యమైన జంట. భూలక్ష్మి పుట్టింటిని మరచి మెట్టింటి కోసం అహర్నిశలు కష్టపడుతుంది. ఆసరాకు అత్తమామలు కూడా లేరు. చిన్న ఇల్లు, ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగ బిడ్డ. భర్త అమాయకుడు. ఉన్న కాస్త పొలంలో రెక్కలు ముక్కలు చేసుకుని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(1), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

పనిచేయడం తప్ప వేరే ఆలోచన లేని వ్యక్తి. భూలక్ష్మి రెండు బర్ల పాలు అమ్ముతూ ఇంటిని పిల్లల్ని చక్కదిద్దుకుంటూ వస్తోంది. కొడుకు పుట్టి రెండు నెలలు పూర్తికాగానే పాలు అమ్మడానికి బయలుదేరింది. చిన్న కూతురు కి జ్వరం. పాలు అమ్మడానికి వెళుతూ 9 ఏండ్ల పెద్ద బిడ్డకు ఇంటి బాధ్యతలు అప్పగించి వెళుతుంది. వాడుకల వారికి పాలు పోసిన తర్వాత, మందులు షాప్ కు వెళ్లి సీటి ఇచ్చి ఎంత అయితది అని అడిగింది. తన దగ్గర ఉన్న డబ్బులు సగం మందులు కూడా రావని అర్థం చేసుకుని మళ్లీ వస్తానని చెప్పి వెళ్లి పోయింది. హోటల్లో పాలు పోసి యజమానికి జ్వరం సంగతి చెప్పి మందులకు అవసరమైన డబ్బులు తీసుకోవాలని వెళుతుంది. కానీ హోటల్లో యజమాని ఉండడు. బిడ్డ బాధ గుర్తుకొచ్చి ఎలాగైనా మందులు తీసుకోవాలని చివరికి హోటల్ యజమాని ఇంటికి వెళుతుంది. అక్కడ యజమానితో పాటు అతని భార్య కూడా ఇంట్లో ఉండదు. వాళ్ల కొడుకు మాత్రమే ఉంటాడు. ఏం కావాలో తనతో చెప్పమని వెటకారంగా మాట్లాడుతుంటే భూలక్ష్మికి చాలా కోపం వచ్చినా అవసరం గుర్తొచ్చి కోపం మనసులోనే అణిచివేస్తుంది. ఎందుకంటే అవసరం తనది. కాబట్టి. ఆమె అవసరం తీర్చడానికి తనకేం కావాలో యజమాని కొడుకు చెప్పాడు. ఇప్పుడు కాదు ఇంకోసారి అని భూలక్ష్మి వారించి తప్పించుకోబోయిన వీలు కాలేదు. అవసరం తీరాక 30 రూపాయలు చేతిలో పెట్టి రెండు కార పొట్లాలు గంపలో వేశాడు. మందులు కొని భూలక్ష్మి ఇంటిదారి పట్టింది. మబ్బుల చేసిన పాపం, మాటలు, చేష్టలు గుర్తుకొచ్చి భూమి ఆకాశం దద్దరిల్లేలా ఏడవాలని ఉన్న ఏడవలేని నిస్సహాయత తనది. బిడ్డకు పాలిచ్చే తల్లి బాలింత అని కూడా చూడకుండా భూలక్ష్మి నిస్సహాయతను అవసరాన్ని అడ్డుపెట్టుకుని ఆమెను శారీరకంగా వాడుకున్న చిన్న యజమాని వ్యక్తిత్వం ఎంత నీచమైనదో ఈ కథ తెలియజేస్తుంది. తన నిస్సహాయతను బాధను అణిచి పెట్టుకుని ఇంటిదగ్గర తన పిల్లలు తనకోసం ఎంత ఆత్రుతగా ఎదురు చూస్తుంటారో గుర్తుకొచ్చేసరికి ఇంటివైపు వేగంగా అడుగులేస్తుంది భూలక్ష్మి.

**కళేబరం** :- ఈ కథ మాదిగ కులం వారి జీవన విధానంలో వచ్చిన మార్పులను తెలియజేస్తుంది. ఈ కులం వారు ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలలో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(1), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

నివసిస్తున్నారు. చారిత్రాత్మకంగా పరిశీలించి చూస్తే వీరు చర్మకారుల పని, తోలు పని, చిన్న చిన్న చేతి పనులతో సంబంధం కలిగి ఉన్నట్లు తెలుస్తుంది. ఒకప్పుడు వీరి జనాభాలో చాలా భాగం చెప్పులు కుట్టే వారిగా పనిచేసేవారు. అంతేకాకుండా పండుగలు మరణాలు వివాహ వేడుకలు దండోరా వేసే సమయాల్లో డప్పును వాయించేవారు. కొంతమంది సాంప్రదాయకంగా కొమ్ము ఊదడం డప్పు కొట్టడం జంతువుల కళేబరాలను తొలగించడం బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయడం వంటి చిన్న చిన్న పనులు చేస్తూ ఉండేవారు. కాలక్రమంలో ఉన్నత కులాల వారు తమను నీచంగా చూస్తున్నారని గ్రహించి వారి వృత్తులను మార్చుకున్నారు. విద్యను అభ్యసించడం మొదలుపెట్టారు. 1960 తర్వాత వీరి జీవితాలలో గణనీయమైన మార్పులు వచ్చాయి. తరాలు మారే కొద్ది వారి ఆలోచన విధానంలో మార్పులు వచ్చాయి. నేడు పాత కులవృత్తులను వదిలేసి తమకు నచ్చిన పనులు చేసుకుంటూ జీవితాన్ని కొనసాగిస్తున్నారు అని తెలిపే కథ కళేబరం.

ఈ కథలో మోహన్ రెడ్డి చాలా మంచి వ్యక్తి. నలుగురికి సహాయపడేవాడు. గ్రామ పెద్దగా ఉన్నాడు. మోహన్ రెడ్డి ఇంట్లో పాలిచ్చే గేద చనిపోయింది. దానికి తీసి బయట మాదిగలే పడేయాలని రెడ్ల ఆలోచన. మేమెందుకు చేయాలని మాదిగ కులంలోని యువకుల వాదన. చివరికి యువకులంతా మేము చేయమని తెగేసి చెప్పేశారు. కానీ కొందరు పెద్దవాళ్లు మోహన్ రెడ్డి మంచితనం తెలిసిన వాళ్ళు ఆ చనిపోయిన గేదె కళేబరాన్ని తీసి పడేయాలని అనుకున్నా వారికి తగిన శక్తి లేదు. ఇదే విషయాన్ని పెద్ద వాళ్ళందరూ కలిసి రెడ్లకు తెలియజేశారు. చివరికి అందరూ కలిసి ఆ కళేబరాన్ని తీసి బండిమీదకి ఎక్కించి పడేయాలని నిర్ణయానికి వచ్చారు. రెడ్లందరూ తల వైపు పట్టుకొని, మాదిగలంతా వెనక వైపు పట్టుకొని అతి కష్టం మీద ఆ కళేబరాన్ని బండి పైకి ఎక్కించారు. దాని నుండి వచ్చే వాసనని రెడ్లు భరించలేకపోయారు. ఎంతో మంచివాడైనా మోహన్ రెడ్డికే మాదిగలు పలకలేదంటే ఇక రేపు మన పరిస్థితి ఎలా ఉంటుందో అనుకుంటూ ఆలోచనలో పడ్డారు మిగిలినవారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ఈ కథ ద్వారా మాదిగలు తమ వృత్తులను వదిలి వేరే వృత్తులు చేసుకుంటూ జీవితాలను సాగిస్తున్నారని తెలుస్తుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(1), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

**పునరావాసం** :- మల్లయ్యది మంచి పేరు ఉన్న రైతు కుటుంబం. చిన్న చిన్న పంచాయతీలలో పెద్దమనిషి. ఒకరికి పెట్టే వాడే కానీ చేయి చాపి వేరొకరిని ఎప్పుడూ ఏదీ అడగని గొప్పగుణం. అలాంటి మల్లయ్య సొంతూరు వదిలి కట్టారాంపూర్ కు వచ్చి ఎనిమిది సంవత్సరాలయింది. దీనికి కారణం పెద్ద చెరువు కట్టాలనే ప్రభుత్వ నిర్ణయం. అక్కడ పెద్ద చెరువు నిర్మాణం వద్దని చెప్పమని దొర దగ్గరకు వెళ్లి మొరపెట్టుకున్నారు ఆ గ్రామ ప్రజలు. కానీ దొర ఇండ్లకు, భూములకు గవర్నమెంట్ చాలా డబ్బులు ఇస్తుంది. వాటితో ఏదో ఒక పని చేసుకోవచ్చని చెప్పి అందరిని పంపించేశాడు. వకీళ్ల ఫీజులు, కోర్టు ఖర్చులు పోగా మల్లయ్యకు 1,25,000 రూపాయలు వచ్చాయి. మల్లయ్యతో పాటు మరికొన్ని కుటుంబాలు ఊరిపై ఉన్న ప్రేమతో అక్కడే ఉన్నాయి. వానాకాలం రానే వచ్చింది. చెరువు నిండి నీరంతా గ్రామంలోకి చేరడంతో కొంతమంది పాము కాట్లకు భలై చనిపోయారు. మిగిలిన వారు ఎవరికి తోచినట్లు వాళ్ళు వెళ్లిపోయారు. ఊరు మునిగిపోయింది. అప్పుడే మల్లయ్య భార్య పిల్లలతో కట్టా రాంపూర్ వచ్చాడు. ఉన్న డబ్బుతో మూడేళ్లలో ఇద్దరు ఆడపిల్లల పెళ్లిళ్లు చేసేసాడు. ఇప్పుడు బండి కడుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వర్షాలు పడినప్పుడు ఆ పని ఉండదు. తినడానికి సరైన తిండి లేక, ఎద్దులకు కావలసినంత గడ్డి కూడా వేయలేని పేదరికంలో బతుకుతున్నాడు. పునరావాసం పేరుతో ప్రభుత్వం ఇచ్చే డబ్బులు సగభాగం మధ్యవర్తులుగా ఉండే దళారులు బాగా సంపాదించుకుని సంతోషంగా జీవిస్తున్నారు. కానీ ఇళ్లకు భూములకు నిజమైన యజమానులు మాత్రం కూలీలుగా మారి బాడుగ ఇళ్లలో ఉంటూ అతి కష్టం మీద తమ జీవితాలను గడుపుతున్నారు. పునరావాసం పేరుతో ప్రభుత్వం అందించేవి ఏవి కూడా పూర్తిగా ప్రజలకు చేరడం లేదనేది ఈ కథ ద్వారా తెలుస్తుంది. ఒకప్పుడు పదిమందికి అన్నం పెట్టిన మల్లయ్య నేడు పూట పూటకి తిండి వెతుక్కోవలసిన పరిస్థితికి చేరుకున్నాడు. ఈ కథలో మల్లయ్య కూడా తన ఈ దుస్థితికి కారణం ఎవరో తెలిసినా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నాడు. తన పరిస్థితికి ఎవరిని నిందించాలో కూడా తనకే తెలియదు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(1), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

**శాంతిభద్రతలు**:- భర్తకి భార్య బలం కావాలే గాని బలహీనత కాకూడదు అంటారు. అదేవిధంగా భార్యకి భర్త భరోసా కావాలి కానీ భారం కాకూడదు. భార్యాభర్తల అనుబంధం అన్యోన్యంగా ఉండాలే కానీ అయోమయంగా ఉండకూడదు. భార్యాభర్తలు ఇరువురు ఒకరికొకరు అండగా గౌరవంగా లేకపోతే వారి జీవితాలు ఎలా ఉంటాయో తెలియచేసే కథ ఇది. ఈ కథలో అశోక్, శోభ ఇద్దరూ ఉద్యోగస్తులే. ఇతరుల దృష్టిలో వాళ్ళు ఆదర్శ దంపతులు. కానీ లోపల దానికి వ్యతిరేకంగా జీవిస్తున్నారు. అతని జీవితమంతా ఎప్పుడూ ఏదో అసంతృప్తి అశాంతి విసుగు ఉంటుంది. ఆమె బ్రతుకు పొడుగునా నిరంతరం ఒక అసౌకర్యం ఒక పరాధీనం ఒక దూరం భయంకరంగా పట్టి పీడిస్తున్నాయి. 20 ఏళ్ల తమ సంసార జీవితంలో తన ప్రమేయం లేకుండానే ఇద్దరు పిల్లల్ని కనింది శోభ. ప్రతిరోజు రాత్రి తన మానసిక స్థితిని చూడకుండా భర్త పెట్టే సాధింపులు, భార్యలో శారీరక సుఖాన్ని తప్ప ఇంకేమీ చూడని అశోక్ అంటే రోజు రోజుకి అసహ్యం పెరిగిపోతూనే ఉంది. తాను సంపాదిస్తున్నప్పటికీ ఎందుకు ఇంత ఓపికగా ఉందో ఆమెకే అర్థం కావడం లేదు.

చిన్ననాటి స్నేహితురాలు జానకి 25 సంవత్సరాల తర్వాత శోభను చూసి నాలుగు రోజులు ఉండి పోవాలని వచ్చింది. ఆమె ముందు అశోక్ ప్రవర్తన చూసి "అదృష్టవంతురాలివే" అంది. కానీ ఆమె అభిప్రాయాన్ని అశోక్ నిలబెట్టుకోలేకపోయాడు. అతని ప్రవర్తన అంతా నటన అని జానకికి తెలిసిపోవడంతో తన బాధలు అన్నిటినీ జానకికి చెప్పుకుని బోరున ఏడ్చింది శోభ. జానకి తన భర్తకి తాను త్వరలో విడాకులు ఇవ్వబోతున్నట్లు తెలిపింది. స్వేచ్ఛ లేని చోట జీవితాన్ని హాయిగా గడపలేనని ఈ నిర్ణయం తీసుకున్నట్లు జానకి శోభతో చెప్పింది. శోభకు కూడా ఆలోచించి నిర్ణయాలు తీసుకోమని చెప్పింది. అక్కడ ఉండలేక మరునాటి ఉదయమే వెళ్ళిపోయింది జానకి.

అశోక్ ప్రవర్తనకు విసిగిపోయిన శోభ అతనిపై విరుచుకుపడింది. పెద్దగా అరచి గొడవ పడింది. చివరికి అశోక్ చేయి చేసుకున్నాడు. అశోక్ దృష్టిలో శాంతి అంటే ఏమిటో అర్థం చేసుకున్నా శోభకు అసహ్యం కలిగింది. అయినా యధా ప్రకారం అశోక్ ఆమెను అడుక్కోవడం, ఆమె ఇష్ట ఇష్టాలతో సంబంధం లేకుండా వాడుకోవడం అలవాటైపోయింది. భార్యకి భర్త దగ్గరే ప్రశాంతత భద్రతా లేకుంటే ఆ జీవితం ఎంత నరకంగా ఉంటుందో ఈ కథ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(1), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

తెలియజేసింది. ఈ కథలో జానకి తన స్వేచ్ఛ కోసం భర్తను దూరం చేసుకుంటే, శోభ మాత్రం తాను ఎందుకు ఇంత ఓపికగా ఉందో తనకే అర్థం కాని అయోమయంలో జీవితాన్ని సాగిస్తూనే ఉంది.

**ముగింపు**:- జూకంటి జగన్నాథం గారి కథలను పరిశీలిస్తే ఈయన కథలలో ఒక తాత్వికత దాగి ఉంది. విలువల కోసం, సమానత్వం కోసం, స్వేచ్ఛ కోసం చేసే పోరాటం ఉంది. అన్యాయాన్ని ఎదిరించడం ప్రశ్నించడం ఉంది. మనిషి కోసం ఆలోచన, తపన ఉన్న కథలివి. రచయితకి మనిషి అసహజత్వం పట్ల ఏమీ చేతగానితనం పట్ల అవగాహన ఉంది. ప్రశ్నించే ధోరణి కనిపిస్తుంది. రాజీ పడటం పట్ల అసంతృప్తి ఉంది. మనిషికి ఎక్కడ ఎలా స్పందించాలో తెలుసు కానీ సమస్య అంతా స్పందించకపోవడం పట్లనే అని అర్థం చేసుకున్నారు. సమస్య ఎక్కడ ఉంటుందో పరిష్కారం కూడా అక్కడే ఉంటుంది అని గట్టిగా నమ్మే వ్యక్తి. ఒకవైపు పాలనా విధానాలను ప్రశ్నిస్తూనే నిరంతరం సమాజంలో రావాల్సిన మార్పు కోసం అభివృద్ధి కోసం ప్రయత్నం చేశారు. సమాజ దుస్థితికి కారకులు ఎవరో పరిష్కర్తలు కూడా వాళ్లే అని గ్రహించారు. సమాజం మారాలని అందరూ కోరుకుంటారు కానీ, మార్పు కోసం నిరంతరం ప్రయత్నం చేసే వాళ్లకు ఎంత మంది సహకరిస్తున్నారు?. ఒకప్పుడు మనుషులు టీవీ ప్రపంచంలోకి, ఇప్పుడు సెల్ఫోన్ ప్రపంచంలోకి వెళ్ళిపోతున్నారు కానీ రావలసిన చోటికి అవసరమైనప్పుడు రావడం లేదు. మనిషిలో కదలిక, చలనం,స్పందన లోపించడమే అసలైన వర్తమాన సంక్షోభమని ఈయన కథలు నిరూపించాయి.

మనిషి మానవత్వం, సున్నితత్వం, వివేకం, చైతన్యం కోల్పోయి ఒక వికృత జీవిగా ఎందుకు మిగిలిపోతున్నాడు అనే లోతైన విషయాలను తన కథల్లో చర్చించారు. ఇంట్లో కుటుంబ సభ్యులను, ఆఫీసుల్లో తోటి ఉద్యోగులను సరిదిద్దాల్సిన చోట, ప్రజల సమస్యలను ఉచితంగా పరిష్కరించాల్సిన చోట, ప్రభుత్వ సేవలకు కూడా ఖరీదు కట్టే చోట తక్షణం మార్పు రావాలని భావించారు. అదేవిధంగా స్త్రీలపై కొనసాగుతున్న దౌర్జన్యాలు, దాడులు, గృహహింసా పద్ధతులు మారాయి గాని నిరంతరం దోపిడీ, హింస మాత్రం అడుగడుగున జరుగుతూనే

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(1), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

ఉన్నాయి. ఇలా సమకాలీన సమస్యల పట్ల స్పందిస్తూ కథలను రాసిన వ్యక్తి జూకంటి జగన్నాధంగారు.

**ఆధార గ్రంథాలు :**


1 జూకంటి జగన్నాధం కథలు (2020)

2. జూకంటి జగన్నాధం కవిత్వంలో ప్రపంచీకరణ పరిణామాలు - బూర్ల వెంకటేశ్వర్లు

3 ప్రపంచీకరణ కవిత్వం - వస్తు శిల్పాల పరిశీలన - పెద్దింటి ముకుందరావు

4. తెలుగు కవిత్వం ప్రపంచీకరణ ప్రభావం - డాక్టర్. జి. అరుణ కుమారి